- ఈబేలో వెయ్యి మంది ఉద్యోగులపై వేటు
- ఉన్నత విద్య చదివితే దీర్ఘాయుష్షు!
- వచ్చే నెల 16న భారత్ బంద్: రైతు సంఘాలు
- విపక్ష ఇండియా కూటమికి బీటలు!
- అత్త సంరక్షణ కోడలిదే: జార్ఖండ్ హైకోర్టు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


సింగిల్ చార్జ్‌తో 320 కిలోమీటర్లు



సరికొత్త ఈవీని ప్రవేశపెట్టిన సిట్రాయిన్ › 14


గురువారం THURSDAY 25.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 210 ‖ వెల (Price) రూ.6.50 | పౌర్ణమి

గురువారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-07. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత ఋతువు పుష్య మాసం తిథి: పౌర్ణమి రాత్రి 11-24 వరకు. నక్షత్రం: పునర్వసు ఉదయం 8-16 వరకు, తదుపరి పుష్యమి. వర్జ్యం: సాయంత్రం 5-01 నుంచి సాయంత్రం 6-46 వరకు. రాహుకాలం: పగలు 1-52 నుంచి పగలు 3-17 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-39 నుంచి ఉదయం 11-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-05 నుంచి పగలు 3-51 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-29 నుంచి తెల్లవారుజామున 5-13 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# వన్ డే జాబ్

## అట్ల ఉద్యోగమిచ్చి.. ఇట్ల గుంజుకున్నరు

**సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్-2 ఉద్యోగులకు చేదు అనుభవం**

- ఉద్యోగంలోకి ఎక్కామని సంబురపడేలోపే
- మరుసటి రోజే రావొద్దని మౌఖిక ఆదేశాలు
- 146 మంది పోస్టింగ్‌లను నిలిపేసిన సంస్థ
- 400కు పైగా కారుణ్య నియామకాలకు అడ్డుకట్ట
- వాటి భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన కేసీఆర్ సర్కార్
- క్రెడిట్ కోసం కాంగ్రెస్ కుట్రలని ఆరోపణలు





సింగరేణి సంస్థలో ఉద్యోగం అంటే ఆషామాషీ కాదు. అలాంటి సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఒక రోజు పని చేశారు. మస్టర్ సైతం పడింది. ఏండ్ల తరబడి కష్టపడి చదివి.. ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో మెరిట్ సాధించి.. కోర్టు కేసులను ఎదుర్కొని.. చివరకు ఉద్యోగం సాధించి.. తొలి రోజు విధులు నిర్వహించామని సంబురపడే లోపే చేదువార్త అందింది.

మరుసటి రోజు నుంచి ఉద్యోగానికి రావొద్దంటూ అదే రోజు సాయంత్రం పిడుగులాంటి మౌఖిక ఆదేశాలు వచ్చాయి. దీంతో సింగరేణి సంస్థలో జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్-2 ఉద్యోగాలు పొందిన 146 మంది ఆశలు ఆవిరయ్యాయి. అప్పటి నుంచి ఎవ్వరి దగ్గరకు వెళ్లినా.. ఉద్యోగాలపై స్పష్టత కరువైందని బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై సింగరేణి సీఎండీ బలరాంను నాలుగైదుసార్లు కలిసినా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వేడుకున్నా ఒకరిపై ఒకరు కారణాలు చెప్పి తప్పించుకొంటున్నారని వాపోతున్నారు. ఇదిలా ఉండగా, ఈ ఉద్యోగాలు కూడా తామే ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడానికే కాంగ్రెస్ సర్కారు సింగరేణిలో రిక్రూట్‌మెంట్‌ను ఆపేసిందనే ప్రచారం జరుగుతున్నది.





మంచిర్యాల, జనవరి 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సింగరేణి సంస్థ జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్-2(ఎక్స్‌టర్నల్) పోస్టులకు 2022 జూన్‌లో నోటిఫికేషన్ ఇచ్చింది. డిగ్రీ అర్హతతో అదే ఏడాది సెప్టెంబర్ 4న పరీక్ష నిర్వహించింది. సెప్టెంబర్ 11న రిజల్ట్ కూడా వచ్చింది. అయితే.. పరీక్ష రాసిన వారిలో కొందరు కోర్టును ఆశ్రయించారు. మెరిట్ లిస్ట్‌లో ఉన్న అభ్యర్థుల న్యాయ పోరాటంతో సింగిల్ బెంచ్ విచారణ అనంతరం డివిజన్ బెంచ్‌కి చేరింది. వాదోపవాదనలు, ఆధారాలన్నీ పరిశీలించిన తర్వాత 2023, సెప్టెంబర్ 21న జస్టిస్ షావలీ, జస్టిస్ అనిల్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం వెంటనే వీరికి పోస్టింగ్‌లు ఇవ్వాలంటూ ఆదేశించింది. ఈ మేరకు మెరిట్ లిస్ట్ ఆధారంగా అక్టోబర్ 3, 4 తేదీల్లో కొత్తగూడెంలోని సింగరేణి కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి మరుసటి రోజే మెడికల్ ఎగ్జామినేషన్ చేశారు. అన్నీ సజావుగా జరుగుతున్నాయనుకున్న సమయంలో సింగరేణిలో అంతర్గత బదిలీలు, ఉద్యోగులకు కౌన్సెలింగ్‌లు అని చెప్పి కొంత ఆలస్యం చేశారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చింది. ఆ ఎన్నికలు పూర్తయ్యాక డిసెంబర్ 11న 146 మందిని ఎంపిక చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. అదేరోజు మెరిట్ ప్రకారం ఏరియాలు అలాట్ చేసి, జాయినింగ్ ఆర్డర్లు ఇచ్చారు. అప్పుడే సింగరేణి ఎంప్లాయ్‌మెంట్ కోడ్ జనరేట్ అయ్యింది. ఉద్యోగం › 8వ పేజీలో

## చదువుకున్నోళ్లందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు

# ఇవ్వలేం

- అర్హులకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలిస్తాం
- ఫిబ్రవరిలో మెగా టీచర్స్ జాబ్ మేళా
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు



యాదాద్రి భువనగిరి, జనవరి 24 (నమస్తే తెలంగాణ): అందరికీ ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తేల్చిచెప్పారు. చదువుకున్నోళ్లందరికీ ప్రభుత్వ కొలువులు ఇవ్వలేమని, అర్హులకు మాత్రం అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపూర్‌లో బుధవారం పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలకు అర్హులు అయితే యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తామని పేర్కొన్నారు. మెడికల్ › 2వ పేజీలో

## మల్టీనేషనల్ కంపెనీలతో

# ఒరిగేదేం లేదు!

## ఆ సంస్థలతో అభివృద్ధి శూన్యం



- వాటితో ఉద్యోగాలు, ఉపాధి, సమానత్వం లభించదు
- చిన్న పరిశ్రమలు, స్టార్టప్‌లను అవి మింగేస్తున్నాయి
- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారానే అభివృద్ధి
- రాష్ట్రంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం
- వెండర్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): బహుళజాతి కంపెనీల వల్ల ఒనగూరే ప్రయోజనమేదీ లేదని, అవి ఎంఎస్ఎంఈలను, స్టార్టప్‌లను మింగేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. బహుళజాతి కంపెనీలతో సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన అనేవి భూతద్దం పెట్టి వెదికినా కనిపించవని అన్నారు. బహుళజాతి కంపెనీల పెట్టుబడుల కోసం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు దావోస్ సదస్సులో పాల్గొని వచ్చిన తెల్లారే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. › 11వ పేజీలో

• ఫ్రెండ్లీ పోలీసింగ్!!






# జుట్టు పట్టి.. ఈడ్చుకెళ్లి..

## విద్యార్థినిపై జులుం.. నడిరోడ్డుపై పోలీసుల కర్కశత్వం

### కిందపడ్డా గొరగొరా గుంజుకుపోయిన వైనం

భవిష్యత్తుకు భరోసానిచ్చేలా వ్యవసాయ వర్సిటీ ఉండాలని.. ఆ భూములను ఇతర నిర్మాణాలకు ఇవ్వొద్దని నినదించిన విద్యార్థి నాయకురాలిపై పోలీసులు జులుం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా కర్కశంగా ప్రవర్తించారు. › 10

రాజేంద్రనగర్‌లోని వర్సిటీ భూములను హైకోర్టు నిర్మాణాలకు ఇవ్వొద్దని డిమాండ్ చేసినందుకు విద్యార్థిని అని కూడా చూడకుండా బైక్‌పై కూర్చొన్న ఇద్దరు మహిళా పోలీసులు స్టూడెంట్ లీడర్ జుట్టు పట్టుకొని గొరగొరా గుంజుకుంటూ తీసుకెళ్లారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌కాగా, పోలీసుల తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. కాంగ్రెస్ సర్కారు కొలువుదీరగానే ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండదని చెప్పినట్టే చేసిచూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు మహిళా కానిస్టేబుళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఎమ్మెల్సీల తిరస్కరణపై

# విచారిస్తాం

హైకోర్టు వెల్లడి

దాసోజు, కుర్ర పిటిషన్లపై విచారణ

› 2

## ఐఆర్డీ సీఈవోగా కాత్యాయనీదేవి

పశుసంవర్ధకశాఖ సంయుక్త కార్యదర్శిగా అమోయ్‌కుమార్

వెయిటింగ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్

› 2

## భూ లావాదేవీల్లో ఇంటి దొంగలెవరు?


సర్కారు విచారణ ఏమైంది?

రంగారెడ్డిలో 98 దస్తావేజుల అక్రమ రిజిస్ట్రేషన్లలో తేలని గుట్టు

తాజాగా ఐదు జిల్లాల కలెక్టర్లతో ధరణి కమిటీ సమావేశం

ప్రాధాన్యం సంతరించుకున్న రంగారెడ్డి కలెక్టర్ శశాంక హాజరు

› 10


# రైతుబంధు సగం మందికే

## రైతుబంధు అడిగితే చెప్పుతో కొడ్తరా?

- కాంగ్రెస్ నాయకులను ఏ చెప్పుతో కొట్టాలి?
- డిసెంబర్‌లోనే ఇస్తామన్న రుణమాఫీ ఏమాయె?
- నమ్మితే ఆటో కార్మికుల కొంప కొల్లేరు చేశారు
- బస్సుల్లో మహిళలు కొట్టుకొనే పరిస్థితి తెచ్చారు
- కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్
- రైతులు ఓటుతో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- కరీంనగర్‌లో సోషల్ వారియర్స్‌తో సమావేశం

› 2




## ఇప్పటివరకు వచ్చింది 2 ఎకరాలకే

**పంపిణీ చేసింది రూ.2 వేల కోట్లు.. ఇంకా ఇవ్వాల్సింది 5,600 కోట్లు**

**ఆశగా ఎదురుచూస్తున్న మిగిలిన రైతులు .. సాయం అందక ఇబ్బందులు**

• **నాటేసి పదిహేను దినాలైనా పైసలు రాలే**



*నాకు 1.20 ఎకరాల భూమి ఉన్నది. నాటేసి 15 దినాలైనా రైతుబంధు రాలేదు. నేను చిన్న రైతును. ఇప్పుడు పొలానికి ఎరువులు, మందులు కొనాలంటే డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నా. దుకాణం సేటు ఉద్దెర ఇస్తలేడు. సొసైటీలో గూడా పైసలు ఇస్తేనే మందు బస్తా ఇస్తున్రు. కేసీఆర్ ఉన్నప్పుడు సమయానికి పెట్టుబడి సాయం ఇవ్వడం వల్ల ఎవ్వనికి చేయి చాపకుండా నాట్లేసినం. ఇప్పుడు చాలా కష్టంగా ఉన్నది.*

*- బైర కొమురయ్య, పెగడపల్లి, జగిత్యాల జిల్లా*

› 3

# 100 కోట్ల అక్రమాస్తులు!

**హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ ఇంట్లో ఏసీబీ సోదాలు** › 2

**14 బృందాలతో 20 చోట్ల ఏకకాలంలో రైడ్.. 20 కోట్ల నగదు, నగలు, గ్యాడ్జెట్స్ స్వాధీనం**





బుధవారం తెలంగాణభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు

› 2

# చివరి వరకు కేసీఆర్‌తోనే

- మాపై దుష్ప్రచారం చేస్తున్నారు.. అధిష్ఠానానికి మాపై నమ్మకం ఉన్నది
- ప్రచారం ఆపకుంటే పరువునష్టం దావా.. మెదక్ ఎంపీ స్థానం మాదే
- ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిశాం
- ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు స్పష్టీకరణ



సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన నేవీ కమోడోర్ కార్తీక్‌శంకర్, సర్కిల్ డీఈవో రోహిత్ భూపతి, కెప్టెన్ సందీప్‌దాస్ తదితరులు

# వికారాబాద్‌లో నేవీ రాడార్ స్టేషన్

## దామగూడెం ఫారెస్ట్‌లో 1,174 హెక్టార్ల భూమి బదిలీ

## సీఎం రేవంత్‌రెడ్డితో తూర్పు నావికాదళం అధికారుల భేటీ

హైదరాబాద్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): దేశంలోనే రెండో వెరీ లో ఫ్రీక్వెన్సీ (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ స్టేషన్ వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు కానున్నది. వికారాబాద్ మండలం పూడూరు సమీపంలోని దామగూడెం అటవీ ప్రాంతంలో ఈ స్టేషన్‌ను భారత నావికాదళం ఏర్పాటు చేయనున్నది. తమిళనాడులోని తిరునల్వేలిలో ఉన్న ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ రాడార్ స్టేషన్ మొదటిది. 1999 నుంచి అది నావికాదళానికి సేవలు అందిస్తున్నది. రెండో రాడార్ స్టేషన్ ఏర్పాటుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా గుర్తించిన వైజాగ్ తూర్పు నౌకాదళ కమాండ్.. 2010 నుంచి రాష్ట్ర › 3వ పేజీలో

## అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ అవినీతి

**రెవెన్యూ, పోలీస్, రవాణా, ఎక్సైజ్‌లోనూ ఎక్కువే**

**వైరల్‌గా మారిన ఏసీబీ చీఫ్ సీవీ ఆనంద్ ట్వీట్స్** › 8